

స్పీకర్ అనర్హత నోటీసులు: గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



రాధాకృష్ణ.. పిచ్చి రాతలు మానుకో: పొన్నవోలు సీరియస్

సంపుటి : 03 సంచిక : 282 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 24-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## హెడ్ విధ్వంసక సెంచరీ.. 123 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు.. రెండు రోజుల్లోనే యాషెస్ టెస్ట్ ఖతం!



రెండు రోజుల్లోనే ముగిసిన మ్యాచ్.. ఇంగ్లండ్‌పై ఆసీస్ 8 వికెట్ల గెలుపు

క్రికెట్ చరిత్రలో కొన్ని ఇన్నింగ్స్‌లు చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి ఒక అద్భుతమైన, విధ్వంసకరమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో హెడ్ కేవలం 69 బంతుల్లోనే సెంచరీ సాధించి, 123 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. హెడ్ అద్భుత ప్రదర్శనతో మిగతా..2లో

## ఐబొమ్మ రవి దమ్మున్నోడు.. దమ్ముంటే సైబర్ నేరాలు ఆపండి: సజ్జనార్‌కు తీన్మార్ మల్లన్న సవాల్



సీపీ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని తీన్మార్ మల్లన్న తీవ్ర వ్యాఖ్యలు

రవి దమ్మున్నోడని, సజ్జనార్‌వి ఫేక్ ఎన్‌కౌంటర్లు అని ఆరోపణ

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ



వివరాలు 2లో..

సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమైన త్రిసభ్య కమిటీ

రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు

రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ

ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఈ రోజు ఉదయం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం : రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము

బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు

మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు

ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం



శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం



- కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణ ంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘట నలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి మిగతా..2లో

# విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

- రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ
- యువతకు స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ పై ఫోకస్
- జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్' లో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్: విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై మిగతా..2లో

## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్.. రిజర్వేషన్లపై జీవో విడుదల




గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో

50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు

రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు

100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే

## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు: హరీశ్ రావు



- రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపణ
- విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు కాదని, 9,298 ఎకరాలు అన్న హరీశ్ రావు
- పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా వినియోగిస్తారని ప్రశ్న

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని రూ.4,500 కోట్లకు విక్రయించాలని చూస్తున్నారని, దీని ద్వారా రూ.4 లక్షల 95 వేల కోట్ల మిగతా..2లో

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు...

- లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
- మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు
- లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ




తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం రూ.1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు మిగతా..2లో

## సామ్రాట్ చౌదరికి కీలక హెూంశాఖ... నితీశ్ కుమార్‌ను పక్కకు తప్పిస్తున్నారంటున్న విపక్షాలు



సామ్రాట్ చౌదరికి హెూంశాఖ అప్పగింతను స్వాగతించిన జేడీయూ నేతలు

ముఖ్యమంత్రిని, జేడీయూను అణిచివేసేందుకేనంటున్న విపక్షాలు

రాష్ట్రాన్ని బీజేపీ నియంత్రణలోకి తీసుకుందంటున్న కాంగ్రెస్, ఆర్జేడీ

బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దాదాపు 20 ఏళ్లుగా తన ఆధీనంలో ఉంచుకున్న హెూంశాఖను తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరికి కేటాయించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హెూంశాఖను బీజేపీ నాయకుడికి అప్పగించడంపై మిగతా..2లో

## కర్ణాటక రాజకీయాల్లో కొత్త ట్విస్ట్.. తెరపైకి దళిత సీఎం డిమాండ్



- కర్ణాటక కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం ముదిరిన పోరు
- అధిష్ఠానంపై ఒత్తిడికి ఢిల్లీకి చేరుకున్న డీకే శివకుమార్ వర్గం
- డీకేకు చెక్ పెట్టేందుకు ఇద్దరు కొత్త డిప్యూటీ సీఎంల ప్రతిపాదన
- అధికార మార్పిడి జరిగితే దళిత సీఎంకే పట్టం కట్టాలన్న సిద్ధూ వర్గం
- ఢిల్లీ, బెంగళూరు కేంద్రంగా వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం జరుగుతున్న అంతర్గత పోరు మరింత ముదిరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరడంతో మిగతా..2లో

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన




దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధి నేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపం చానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణా లను పునః పరిశీ లించాల్సిన మిగతా..2లో

## పుట్టపర్తిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్



పుట్టపర్తికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

ఆయనకు ఘన స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న ఉపరాష్ట్రపతి

సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవానికి కూడా హాజరు

## హెడ్ విధ్వంసక సెంచరీ.. 123 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు..

# రెండు రోజుల్లోనే యాషెస్ టెస్ట్ ఖతం!

మొదటి పేజి తరువాయి

ఆస్ట్రేలియా కేవలం రెండు రోజుల్లోనే విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ట్రావిస్ హెడ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన హెడ్, కేవలం 83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 123 పరుగులు చేశాడు. తొలి బంతి నుంచే ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి 36 బంతుల్లో అర్ధశతకం, 69 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెట్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఇంగ్లండ్ బ్యాటర్ గిల్బర్ట్ జెస్సోప్ పేరిట ఉండేది. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ సాధించగా, 123 ఏళ్ల తర్వాత హెడ్ ఆ రికార్డును అధిగమించాడు. ఈ ఇన్నింగ్స్‌తో హెడ్ మరిన్ని ఘనతలు కూడా సాధించాడు. యాషెస్ సిరీస్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండో ఆస్ట్రేలియా ఆటగాడిగా నిలిచాడు. 2006లో ఆడమ్ గిల్‌క్రిస్ట్ 57 బంతుల్లో సెంచరీ చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే, ఆస్ట్రేలియా గడ్డపై ఓపెనర్‌గా అత్యంత వేగంగా సెంచరీ చేసిన డేవిడ్ వార్నర్ (69 బంతులు, 2012) రికార్డును హెడ్ సమం చేశాడు. ఈ మ్యాచ్ ఆద్యంతం నాటకీయ పరిణామాల మధ్య సాగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై 40 పరుగుల ఆధిక్యం సాధించిన ఇంగ్లండ్, రెండో ఇన్నింగ్స్‌లో 65/1తో పటిష్టంగా కనిపించింది. కానీ అక్కడి నుంచి ఆ జట్టు పేకమేడలా కూలిపోయింది. మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగే బంతులకు తోడు, ఇంగ్లండ్ బ్యాటర్ల పేలవ షాట్లతో కేవలం 11 ఓవర్ల వ్యవధిలో 39 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా ఆరు బంతుల వ్యవధిలో ఓలీ పోప్, హ్యారీ బ్రూక్, జో రూట్‌లను ఔట్ చేసి ఆసీస్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. దీంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం 205 పరుగుల విజయలక్ష్యాన్ని ఆసీస్ 28.2 ఓవర్లలో 2 వికెట్లకు ఛేదించింది. మ్యాచ్ మొత్తమ్మీద 10 వికెట్లు పడగొట్టిన మిచెల్ స్టార్క్ ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ కేవలం 847 బంతుల్లోనే ముగియడం విశేషం. యాషెస్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ముగిసిన మూడో టెస్టుగా ఇది రికార్డులకెక్కింది. ట్రావిస్ హెడ్ అసాధారణ ఇన్నింగ్స్‌తో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించిన ఆస్ట్రేలియా, డిసెంబర్ 4న బ్రిస్బేన్‌లో జరిగే డే-నైట్ టెస్టుకు రెట్టించిన ఉత్సాహంతో సిద్ధమవుతోంది.

## ఐబొమ్మ రవి దమ్మున్నోడు..

## దమ్ముంటే సైబర్ నేరాలు ఆపండి: సజ్జనార్‌కు తీన్మార్ మల్లన్న సవాల్

పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్ట్ వ్యవహారం అనూహ్యంగా రాజకీయ మలుపు తీసుకుంది. ఈ అరెస్టుపై కాంగ్రెస్ బహిష్కృత నేత తీన్మార్ మల్లన్న చేసిన సంచలన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన తీవ్ర ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐబొమ్మ రవి దమ్మున్నవాడని, అందుకే అతనికి ప్రజల మద్దతు ఉందని తీన్మార్ మల్లన్న అన్నారు. "వంద రూపాయల టికెట్‌ను వేలల్లో అమ్ముకునే సినిమా వాళ్లు ఏమైనా సంసారులా?" అని ప్రశ్నించారు. సినిమా ప్రముఖులతో కలిసి సజ్జనార్ మీడియా సమావేశం నిర్వహించడంపై మండిపడ్డారు. రవి భార్య సమాచారం ఇవ్వకుంటే పోలీసులు అతడిని పట్టుకునేవారే కాదని, సినిమా డైలాగులు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. సజ్జనార్ చేసేవన్నీ ఫేక్ ఎన్‌కౌంటర్లేనని, వరంగల్‌లో చేసింది కూడా అదేనని మల్లన్న తీవ్ర ఆరోపణలు చేశారు. "నీకు దమ్ముంటే దేశంలో జరుగుతున్న సైబర్ క్రైమ్‌లు, కిడ్నాప్‌లు, ఆర్థిక నేరాలను ఆపి చూపించు" అంటూ సవాల్ విసిరారు. గతంలో సీవీ ఆనంద్ కూడా ఇలాంటి సైబర్ మోసాలు ఆగవని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. గత కొంతకాలంగా సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారిన ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్టుతో ఇండస్ట్రీ వర్గాలు ఊపిరిపీల్చుకున్నాయి. అయితే అధిక టికెట్ ధరల కారణంగా థియేటర్లకు వెళ్లలేని సామాన్యులు మాత్రం రవికి మద్దతు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే మల్లన్న వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు సమర్థిస్తుండగా, మరికొందరు పోలీసు శాఖను అగౌరవపరిచారంటూ మండిపడుతున్నారు. మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ...

## నితీశ్ కుమార్‌ను పక్కకు తప్పిస్తున్నారంటున్న విపక్షాలు

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నితీశ్ కుమార్ రెండు దశాబ్దాలలో మొదటిసారిగా ఈ కీలక శాఖను మరొకరికి అప్పగించడం గమనార్హం. హోంశాఖ బీజేపీ నాయకుడి చేతికి వెళ్లడంతో, కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర వ్యవహారాలను మరింతగా నియంత్రిస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగించడం సముచితమైన నిర్ణయమని, ఆయన సమర్థుడని జేడీయూ నేత, మంత్రి అశోక్ చౌదరి అన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ ఎంతో ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిని అణిచివేసేందుకే...

ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌లోని పార్టీలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ ఇవ్వడం వెనుక జేడీయూను బలహీనపరచడం, ముఖ్యమంత్రిని అణిచివేయడం బీజేపీ లక్ష్యమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి కీలక శాఖను అప్పగించడమంటే నితీశ్ కుమార్‌ను క్రమంగా పక్కకు తప్పించడమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారి మాట్లాడుతూ, బీజేపీ నితీశ్ కుమార్‌ను కేవలం ముఖ్యమంత్రి కుర్చీలో మాత్రమే కూర్చుండబెట్టిందని, వాస్తవానికి పాలనను వారే చేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖను సామ్రాట్ చౌదరికి అప్పగించడం ద్వారా ఇది స్పష్టమైందని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ స్థానం ఇప్పుడు ప్రమాదంలో ఉందని, ఆయన పార్టీ కూడా పతనం అంచున ఉందని ఆయన హెచ్చరించారు. నితీశ్ కుమార్‌ను ఆయన సొంత ప్రభుత్వంలోనే పక్కకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధు సురేంద్ర రాజ్‌పుత్ ఆరోపించారు. తాజా చర్యల ద్వారా బీజేపీ బీహార్ మంత్రివర్గాన్ని తన నియంత్రణలోకి తీసుకుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, బీహార్‌లో బీజేపీ చేతికి హోంశాఖ రావడంతో ఉత్తరప్రదేశ్ తరహా పాలనను కొందరు ఆశిస్తున్నారు.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన

# 37 మంది మావోయిస్టులు...

మొదటి పేజి తరువాయి

కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు. మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు. 37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపై రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని వారికే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే లొంగిపోయిన తెలంగాణ మావోయిస్టులకు ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని అందజేస్తామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు కూడా త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారని, వీరంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన అన్నారు.

## కర్ణాటక రాజకీయాల్లో కొత్త ట్విస్ట్.. తెరపైకి దళిత సీఎం డిమాండ్



మొదటి పేజి తరువాయి

రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. డీకే శివకుమార్ వర్గం ఢిల్లీలో పాగా వేయగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గం బెంగళూరులో ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. సీఎం పదవి మార్పు కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, డీకే శివకుమార్ మద్దతుదారులుగా ఉన్న 10 మందికి పైగా ఎమ్మెల్యేలు గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. త్వరలోనే మరో ఎమ్మెల్యేల బృందం కూడా ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సిద్ధరామయ్య వర్గం, డీకే దూకుడుకు కళ్లెం వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయిన సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో మరో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇది డీకే శివకుమార్ ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, బెంగళూరులో సిద్ధరామయ్యకు విధేయులైన సీనియర్ మంత్రులు కేఎన్ రాజన్న, వెంకటేశ్, డాక్టర్ జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప తదితరులు మంత్రి సతీశ్ జార్కిహోళి నివాసంలో విందు సమావేశం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. డీకే వర్గం ఢిల్లీలో చేస్తున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. అంతేకాకుండా, ఈ సమావేశంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ అధిష్ఠానం అధికార మార్పిడి వైపు మొగ్గుచూపితే, ముఖ్యమంత్రి పదవి డీకే శివకుమార్‌కు కాకుండా దళిత నేతకు ఇవ్వాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో దళిత నేతలు కూడా ప్రత్యేకంగా సమావేశం కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. మొత్తంమీద, విందు రాజకీయాలు, వర్గ సమీకరణాలతో కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు తీవ్రస్థాయికి చేరింది. ప్రస్తుతం రెండు వర్గాలు అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నాయి. రాబోయే కొన్ని రోజులు కర్ణాటక రాజకీయాలకు అత్యంత కీలకం కానున్నాయి.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

**లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా



సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

**బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

మొదటి పేజి తరువాయి

ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025తో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

## పుట్టపర్తిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శనివారం పుట్టపర్తికి విచ్చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేశ్, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ పర్యటనలో భాగంగా. ముందుగా ప్రశాంతి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ సత్యసాయి యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

# రిజర్వేషన్లపై జీవో విడుదల




రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానా లను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారద ర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది. ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు: హరీశ్ రావు

కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆ భూమి 9,298 ఎకరాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రికి సవాల్ విసిరారు. పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే భూములను అప్పగించాలని చూస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 లక్షల కోట్లు రావాల్సిన భూములకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని అన్నారు. మంత్రి మండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ఈ భూములను వేలం వేస్తే రూ.5 లక్షల కోట్లు వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తారని నిలదీశారు.

## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

మొదటి పేజి తరువాయి

ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ - 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్య మిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్‌ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముం దుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు.

## అందుకే ఇచ్చిన హామీలలో జాప్యం జరుగుతోంది: జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన మితిమీరిన అప్పుల కారణంగానే ప్రస్తుతం తాము ఇచ్చిన హామీల అమలులో కొంత జాప్యం జరుగుతోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొ న్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకా లకు అవుతున్న ఖర్చు కంటే కేసీఆర్ చేసిన అప్పులకు చెల్లిస్తున్న వడ్డీనే ఎక్కువగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రులందరూ చేసిన అప్పుల కంటే పది రెట్లు అధికంగా కేసీఆర్ అప్పులు చేశారని ఆరోపించారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## స్పీకర్ అనర్హత నోటీసులు: గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు.

## రాధాకృష్ణ.. పిచ్చి రాతలు మానుకో: పొన్నవోలు సీరియస్

న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా ఎల్లో మీడియా వార్తలు ప్రచురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పిచ్చి రాతలు మానుకోవాలని హితవు పలికారు. మీడియా ముసుగులో ఫేక్ పోస్టులు పెట్టే ఎల్లో మీడియాపై చట్టపరంగా ముందుకు వెళ్తాం' అని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ మొన్న హైదరాబాద్‌కు వస్తే ఆయనను చూసేందుకు వేలాది మంది అభిమానులు వచ్చారు. దానిపై ఆంధ్రజ్యోతి తప్పుడు వార్తలు ప్రచురించింది. హైదరాబాద్‌కు జగన్ వస్తే వేల మంది ఆంధ్ర నుంచి వచ్చారని ఆంధ్రజ్యోతి తప్పుడు వార్తలు రాసింది. అలా రావాలంటే ఎన్ని వందల బస్సులు పెట్టాలో అర్థం చేసుకోండి. కోర్టు వారి అనుమతి లేకుండా వీడియోలు తీసి.. ఎలా ప్రచారం చేస్తారు?. చెత్త పలుకులు రాసే రాధాకృష్ణ అప్‌డేట్ కావాలి. రాధాకృష్ణ ఎప్పటికప్పుడు నేర్చుకొని వార్తలు రాయాలి. ఆంధ్రజ్యోతి, టీవీ5 జర్నలిజం కించపరిచే విధంగా వార్తలు ప్రచురిస్తున్నాయి. మీడియా ముసుగులో ఫేక్ పోస్టులు పెట్టే ఎల్లో మీడియాపై చట్టపరంగా ముందుకు వెళ్తాం.

# జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

మొదటి పేజి తరువాయి

అవసరం ఉందని నొక్కి చెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో




ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# నేడే నాతవరంలో రక్తదాన శిబిరం

విజయవంతం చేయండి నందిపల్లి వెంకటరమణ



**నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువ నాయకులు చింతకాయలు విజయ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నాతవరం మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం కేఎస్ఆర్ టీం యువత ఏర్పాటు చేశారని ఈ రక్తదాన శిబిరంలో మండలంలోని కూటమి నాయకులు యూత్ సభ్యులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# మెదడు, నరాలు, వెన్నెముకకు సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు,ప్రముఖ న్యూరో సర్జన్ యస్ జె బాల పరమేశ్వరరావు.





**ఆలమూరు, నవంబర్ 23(అఖండ భూమి న్యూస్ ):** నరాలు,మెదడు,వెన్నెముకకు సంబంధించిన వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని, సమస్య మొదలవగానే వైద్యులను సంప్రదించడం ద్వారా పరిష్కారం సాధ్యమని ప్రముఖ న్యూరో వైద్యులు యస్ జె బాల పరమేశ్వరరావు సూచించారు. కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ కళ్యాణ మండపంలో రాజమహేంద్రవరం సిటీ న్యూరో కేర్ ఆధ్వర్యంలో నరాలు, మెదడు, వెన్నెముక వ్యాధుల ఉచిత వైద్య శిబిరం, సందీప్ ఐ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చుట్టుప్రక్కల పది గ్రామాల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు అందిస్తున్న న్యూరో సర్జన్ బాల పరమేశ్వరరావును నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్లబాబు, నామాల వెంకటేష్, ఎలుగుబంటి సాయిబాబు, నడిపల్లి వెంకటేశ్వరావు, భావన శ్రీనివాస్, వైట్ల శేషుబాబు, వట్టికూటి సతీష్ తదితరులు సత్కరించారు.

# ఏలేశ్వరంలో జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ నేత బొదిరెడ్డి గోపి





**ఏలేశ్వరం,( అఖండభూమి న్యూస్ నవంబర్ 23):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీలో హైస్కూల్ గ్రౌండ్ నందు కాలేజీ గ్రౌండ్ యూత్ ఏర్పాటు చేసిన శ్రీ వీర హనుమాన్ వ్యాయామ శాల (జిమ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏలేశ్వరం టౌన్ యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి)పాల్గొని నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ నగర పంచాయతీ ప్రజలందరూ ఈ జిమ్ ను సద్వినియోగం చేసికొని మంచి ఆరోగ్యం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ, ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం వర్కింగ్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్,నాయకులు బుగత శ్రీను, రాయుడు,చిన్నా,రుచి రమేష్,సామంతుల గోపి, సామంతుల రాంబాబు,కర్రోతు గాంధీ,కిలారి రామచంద్రరావు, శంకాని బాబ్జి,ఇమ్రాన్ ఖాన్,బత్తుల నాగేశ్వరావు,మరియు కాలేజీ గ్రౌండ్ అండ్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు

# గొల్లపల్లి గంగాధర ప్రతాప్ మనవడు గొల్లపల్లి రాణా మొదటి పుట్టినరోజు వేడుకలు అభిమానుల నడుమ ఘనంగా జరిగాయి



**యానం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి రాష్ట్ర బి.జె.పి మాజీ ఉపాధ్యక్షులు కీ:శే: గొల్లపల్లి గంగాధర ప్రతాప్ తనయుడు యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ లక్ష్మీస్నేహ దంపతుల వంశోద్ధారకుడు గొల్లపల్లి గంగాధర ప్రతాప్ రాణా మొదటి పుట్టినరోజు వేడుకలను యానం బీచ్ రోడ్ లో ఆదివారం ఘనంగా జరిగాయి..ఈ వేడుకకు ఆంధ్రా-పుదుచ్చేరి రాష్ట్ర నాయకులు మరియు యానాం నియోజకవర్గ ప్రజలు కుల-మత-వర్గ వర్ణాలకు అతీతంగా విచ్చేసి చిరంజీవి గొల్లపల్లి గంగాధర ప్రతాప్ రాణాను ఆశీర్వదించి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఏర్పాటుచేసిన విందు లో సుమారు 35 వేలమంది ప్రజలు పాల్గొన్నారు...

# జనసేన క్రియాశీల కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కు పంపిణీ చేసిన నాగబాబు



**గొలుగొండ నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన గొలుగొండ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు పాసంబిల్లి చిరంజీవి భార్య దుర్గాభవానీకి ఆదివారం మంగళగిరిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ.5లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గొప్ప మనస్సుతో ఇన్స్యూరెన్స్ కంపెనీ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు.





**నాతవరం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక నాతవరం శ్రీనివాస భజన బృందం మరియు శ్రీ శారదా లలితా పారాయణ బృందం వారిచే ప్రత్యేక భజనలను కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సత్యసాయిబాబా తన జీవన ప్రస్థానంలో సత్యధర్మశాంతి ప్రేమలనే విలువలను బోధిస్తూ, మానవాళిని విలువైన జీవన మార్గం వైపు పయనింపజేశారన్నారు. ఆధ్యాత్మిక బోధనలతో అజ్ఞానాంధకారాన్ని పారదోలుతూ భక్త కోటిలో చైతన్యకాంతులు నింపారని చెప్పారు. మానవ సేవయే మాధవ సేవ అని బోధించిన సత్యసాయి ఒక వైపు ఆధ్యాత్మిక బోధనలతో మానవాళిని చైతన్యవంతులను చేస్తూనే కనీస అవసరాలకు నోచుకోని బడుగు జీవులకు సేవలందించే మహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ టివిఎల్. రాజు, మాజీ ఎంపిపి నేతల విజయ్ కుమార్, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసిదేముడు, ఎస్ఐ వై.తారకేశ్వరరావు, టీడీపీ నాయకులు ఇటంశెట్టి సీతారామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలపై సమగ్ర అధ్యయనం చేసి శిశు మరణాలు అరికట్టాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి: కూడ రాధాకృష్ణ



**నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో శిశు మరణాలపై సమగ్రంగా అధ్యయనం చేసి శిశు మరణాలు అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు: ఆదివారం విలేకరులతో రాధాకృష్ణ మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో గతంలో పెదబయలు మండలం రుడకోట, ఈ నెల రోజుల వ్యవధిలో ముంచంగిపుట్ మండలం దార్రెల పంచాయతీ డి కుమారిపుట్ లో వరుసగా ఐదుగురు శిశువులు మరణించారని, డి. కుమ్మరిపుట్టు గ్రామానికి చెందిన 4 నెలల చిన్నారి హర్షశ్రీ శనివారం మృతి చెందాడు. మూడ్రోజుల నుంచి పాలు తాగకపో వడంతో నీరసించిపోయాడు. దీంతో తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక సీహెచ్సీకి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పాడేరులోని జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం 7 గంటలకు మృ తిచెందినట్టు తల్లిదండ్రులు శ్రీకాంత్, రాజేశ్వరి తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన లలితశ్రీ అనే 4 నెలల చిన్నారి కూడా ఈ నెల 11న మృతి చెందిం ది. అలాగే, చీపుకుచింతలో ఈ నెల 13న రెండు నెలల బాబు.. తలింబ గ్రామంలో ఈ నెల 5న రెండునెలల పాప మృతి చెందగా, ఇదే గ్రామానికి చెందిన నెల రోజుల బాబు గత నెల 29న మృతిచెందాడు. ఆదివాసి ప్రాంతంలో అనేక చోట్ల శిశు మరణాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టి పట్టినట్లు వ్యవహరించడం చాలా దారుణమని వాటిపై పూర్తి సమగ్ర అధ్యయనం చేయటం లేదని , ఆదివాసులకు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించడం లేదని వారన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఉన్న ఆసుపత్రుల్లో ఆదివాసులకు సకాలంలో వైద్య సేవలు అందే పరిస్థితి లేదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడం కోసం విశాఖపట్నం కేజీహెచ్ లో తీసుకు వెళ్లేసరికి మూడున్నర గంటల సమయం పడుతుందని, అనేకసార్లు ఆదివాసులు మార్గమధ్యంలోనే చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయని వారన్నారు. మారుమూల ఆదివాసి గ్రామాలకు మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసి ఆదివాసులకు అవగాహన పరిచాలని, సకాలంలో వైద్య సేవలు అందేలా ప్రభుత్వం దృష్టి సారించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు (బద్రి)





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నూతనంగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వనపర్తి వీరభద్రరావు (బద్రి) ఆదివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ బద్రిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకుంటున్నాను వీరి సహకారంతో పెరిక కులాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ బద్రి పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి అని ఆయనను పార్టీ గుర్తించి గౌరవించిందని గత ఎన్నికల్లో రాష్ట్రమంతా క్యాంపెయిన్ చేస్తూ జగ్గంపేట నియోజకవర్గం లో కూడా మూడు రోజుల కేటాయించి ఇ క్కడ పెరిక కులానంత ఐక్యమత్యంగా కూటమి ప్రభుత్వానికి పనిచేసే విధంగా కష్టపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట్ రాజు ( చిన్న శ్రీను) గండేపల్లి మాజీ జడ్పిటిసి య ర్రంశెట్టి బాబ్జి, కిర్లంపూడి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, రామకృష్ణాపురం సర్పంచ్ కంత శ్రీను, వనపర్తి సాంబశివరావు, పల్లపు సుబ్బారావు, నడిశెట్టి రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ జిల్లా పెరికకుల పెద్దలు, రాష్ట్ర, జిల్లా పెరిక సాధికారక సమితి కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# ఇక ట్యూబ్‌లెస్ టైర్లకు స్వస్తి..గాలిలేని టైర్లు రానున్నాయ్..!!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భారతీయ ఆటో మార్కెట్ వేగంగా మారుతోంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు ట్యూబ్‌లెస్ టైర్లు సాధారణంగా ఉండేవి. కానీ తరువాత ట్యూబ్‌లెస్ టైర్లు అందుబాటులోకి వచ్చాయి.. భద్రత, సౌలభ్యం రెండింటినీ పెంచాయి. అయితే ఎయిర్‌లెస్ టైర్లు ఇప్పుడు మార్కెట్లో హాట్ టాపిక్‌గా మారాయి. టైర్ టెక్నాలజీలో తదుపరి పెద్ద మార్పుగా వీటిని పరిగణిస్తారు. ఎయిర్‌లెస్ టైర్లు అంటే ఏమిటి? అవి ఎలా పనిచేస్తాయి?, వాటి ప్రయోజనాలు, అప్రయోజనాలు గురించి తెలుసుకుందాం. అలాగే ట్యూబ్‌లెస్ టైర్ల కంటే ఎలా భిన్నంగా ఉంటాయో కూడా తెలుసుకుందాం..

**గాలిలేని టైర్లు అంటే ఏమిటి..?**

గాలిలేని టైర్ల అత్యంత ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే వాటికి గాలి అవసరం లేదు. దీని అర్థం గాలిని నింపాల్సిన అవసరం లేదని. పంక్చర్ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. టైర్ పగిలిపోతుందనే భయం లేదు. గాలికి బదులుగా ఈ టైర్లలో బలమైన రబ్బరు చువ్వలు, బెల్టులు అమర్చబడి ఉంటాయి. ఇవి టైర్‌కు దాని ఆకారం, బలాన్ని ఇస్తాయి. ఇది రాళ్ళు, గాజు లేదా మేకులు వంటి వస్తువులను సులభంగా దాటడానికి వీలు కల్పిస్తుంది. దెబ్బతినే అవకాశం చాలా తక్కువ. వాటి డిజైన్ కూడా చాలా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉంటుంది. ఎందుకంటే వాటి లోపలి భాగం బయటి నుండి కనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా అవి పూర్తిగా నిర్వహణ లేనివి. గాలిని తనిఖీ చేయాల్సిన అవసరం లేదు లేదా తరచుగా మరమ్మతులు చేయాల్సిన అవసరం లేదు. ఇది వాటిని లాంగ్ డ్రైవ్‌లు, కఠినమైన రోడ్లకు అనువైనదిగా చేస్తుంది..

**భారతదేశంలో ఎయిర్‌లెస్ టైర్ల ధర..**

ప్రస్తుతం గాలిలేని టైర్ల ధర చాలా ఎక్కువగా ఉంది. గాలిలేని టైర్ల ధర 10,000 నుండి 20,000 రూపాయల మధ్య ఉంటుందని, ప్రామాణిక ట్యూబ్‌లెస్ టైర్ల ధర 1,500 నుండి 7,000 రూపాయల మధ్య మాత్రమే ఉంటుందని నివేదికలు సూచిస్తున్నాయి. దీని అర్థం గాలిలేని టైర్లు ప్రస్తుతం ట్యూబ్‌లెస్ టైర్ల కంటే చాలా రెట్లు ఎక్కువ ఖరీదైనవి. అయితే, డిమాండ్ పెరిగేకొద్దీ ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు..

**గాలిలేని టైర్లు ఎలా పని చేస్తాయి..?**

గాలిలేని టైర్లు రోడ్డుపై ఉన్న ఏదైనా గుంత లేదా పదునైన వస్తువుకు తగిలినా దాని అకారానికి అనుగుణంగా వాటి స్పోక్‌లను వంచుతాయి. వాటిలో గాలి లేనందున అవి పగిలిపోవు లేదా పంక్చర్ కావు. ఈ సాంకేతికత వాటిని పూర్తిగా పంక్చర్-ప్రూఫ్‌గా



చేస్తుంది.

**ఈ టైర్ భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉందా..?**

ఆటోమొబైల్ ప్రపంచంలో ఎయిర్‌లెస్ టైర్లను ఒక ప్రధాన సాంకేతిక విప్లవంగా పరిగణిస్తారు. అవి పంక్చర్-రహితం. నిర్వహణ-రహితం. అలాగేచాలా మన్నికైనవి. అయితే ధర, రైడ్ నాణ్యత ప్రస్తుతం అతిపెద్ద సవాళ్లు. ఈ సాంకేతికత మరింత సాధారణం అవుతున్న కొద్దీ ధరలు తగ్గుతాయి. రైడ్ నాణ్యత మెరుగుపడుతుంది. ప్రస్తుతం ఎయిర్‌లెస్ టైర్ భవిష్యత్తులో భారతీయ రోడ్లపై వాహనాలను సురక్షితంగా, మరింత సౌకర్యవంతంగా చేయగలవని స్పష్టమైంది.

# బెంగళూరులో సినీ పార్టీలో 7 కోట్ల రూపాయల దోపిడి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బెంగళూరులో సినీఫక్కీలో రూ.7 కోట్ల దోపిడీ, పోలీసులు నిందితులను ఎలా పట్టుకున్నారంటే....దోపిడీ, నగదు రికవరీ (సీఎంఎస్)లో పనిచేసే జేవియర్, బెంగళూరు పశ్చిమప్రాంతంలోని పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహించే అన్నప్ప నాయక్ ఉన్నారు. దోపిడీ జరిగిన తీరు, నిందితులను పట్టుకున్న వైనాన్ని పోలీసు దోపిడీకి గురైన నగదులో పెద్దమొత్తాన్ని రికవరీ చేసినట్టు పోలీసులు తెలిపారు. బెంగళూరులో బ్యాంకుల మధ్య నగదును రవాణ చేస్తున్న వ్యాన్ నుంచి 7.11 కోట్ల రూపాయల నగదును దొచిన కేసును చేధించామని, ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేశామని బెంగళూరు పోలీసులు తెలిపారు. దోపిడీ నగదులో మొత్తం 6.29 కోట్లు రికవరీ చేసినట్టు చెప్పారు. దర్యాప్తు సరైన దిశలో ఉందని, మిగిలిన నగదు మొత్తంతో పాటు ఈ నేరానికి పాల్పడిన ఇతర నిందితులను త్వరలో పట్టుకుంటామని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. అరెస్ట్ అయిన ఆరుగురిలో సెక్యూరిటీ గార్డు గోపాల్ ప్రసాద్, క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కమిషనర్ సీమంత్ సింగ్ వివరించారు 200మందితో వేట నిందితులను పట్టుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గోవాలో 200మంది పోలీసులతో గాలింపు జరిపారు. నగదు దోచుకున్న తరువాత నిందితులు తమవాహనాన్ని మార్చేశారు. నకిలీ నెంబర్ ప్లేట్లు ఉపయోగిస్తూ సీసీటీవీ కెమెరాల నిఘా లేనిచోటా, ఉన్నా పెద్దగా పట్టించుకోని చోట ఆగి క్యాష్ బాక్సులను మార్చుకున్నారు. ఈ దోపిడీ బుధవారం మధ్యాహ్నం 12 గంటల 48 నిమిషాలకు జరిగిందని పోలీస్ కమిషనర్ చెప్పారు. అయితే సీఎంఎస్ సంస్థ ఈ విషయాన్ని మధ్యాహ్నం 1గంట 20 నిమిషాలకు పోలీసులకు తెలిపింది. దొంగలను పట్టుకోవడానికి పోలీసులు భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. అసలేం జరిగింది, ఎలా జరిగింది? బెంగళూరులో బ్యాంకు బ్రాంచీల మధ్య నగదును రవాణా చేస్తున్న వ్యాన్‌ను రిజర్వ్ బ్యాంక్ అధికారులమంటూ ఆపిన కొందరు సాయుధ వ్యక్తులు 7 కోట్ల రూపాయల నగదును దోచుకున్నారని పోలీసులు చెప్పారు. బెంగళూరు నడిబొడ్డున ఈ దోపిడీ చేసిన వారి కోసం పోలీసులు పెద్ద ఎత్తున గాలింపులు చర్యలు మొదలుపెట్టారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట ఇందిరమ్మ చీరల పంపిణీ

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంతన్న కానుకగా గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఐకేపీ సిబ్బంది ఇందిరమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యకమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కోటి మంది మహిళలకు చీరలు అందించడం మహిళల సాధికారతే లక్ష్యంగా, వారిని కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని అదే దిశగా ప్రజాపాలన కోనసాగుతుందని ఆయన అన్నారు.18 సం నిండిన ప్రతి ఆడపడుచుకు చీర అందనుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ సర్వీస్, రేషన్ కార్డులు, ఉచిత రేషన్ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాల్ని ప్రారంభించి మహిళల ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడకుండా మహిళ మంత్రులు సీతక్క, సురేఖలు తయారీ పరిశీలించారన్నారు ఒకె రంగుతో నాణ్యతతో కూడిన చేనేత చీరలు అందించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు కోటి మహిళలకు చేనేత చీరలు అందించే ఉద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతి, అధ్యక్షుడు రాకేష్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రోడ్డ రాజు,కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి,నర్సింలు, ఐకేపీ ప్రతినిధులు లత,సుజాత,మౌనిక,వెంకట్ రాజ్ గౌడ్,స్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు అభివృద్ధిని విస్మరించి.. అవినీతిని ఆదరించారు : ప్రత్తిపాటి

మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి కూడా గడచిన ఐదేళ్లలో చిన్న గుంత కూడా పూడ్చించలేదు.

పనులు చేయని వైసీపీని పట్టుకు వేలాడేవారు ఇప్పటికైనా కూటమిప్రభుత్వ మంచిని గమనించాలి.

రోడ్ల నిర్మాణంలో చంద్రబాబుకు జాతీయస్థాయిలో మంచిపేరు

రూ.60 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు.. రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి

రూ. 2.23 కోట్ల సీ.ఆర్.డీ.ఏ నిధులతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన






**చిలకలూరిపేట నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయకత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరుందని, ప్రజలకు అత్యవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల్లో కూటమిప్రభుత్వం రాజీ పడబోదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్లు, డ్రైన్లు, రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి.. రూ.2.23 కోట్లతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మైదవోలు గ్రామ మంచినీటి చెరువులో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్ లైన్ ప్రారంభించారు.

**కూటమిప్రభుత్వ అభివృద్ధిపై ఆలోచించుకోవాలి.**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి, మొత్తం ఖజానా లూఠీ చేసినా కూడా కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతి పదికన పనులు పూర్తిచేయించారని ప్రత్తిపాటి చెప్పారు. గతప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన వారు యడ్లపాడు మండలంలో ఏనాడూ ఒక్క రోడ్డుపై చిన్న గుంతను కూడా పూడ్చలేదని, అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఫిరంగిపురం-లింగారావు పాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తిచేయలేదన్నారు. ఐదేళ్లలో పనులు చేయని వైసీపీని, ఆ పార్టీ నాయకుల్ని పట్టుకొని వేలాడేవారు పనిచేసేవారిపై నమ్మకం ఉంచాలని, కూటమిప్రభుత్వం చేస్తున్న మంచిపై ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. 17 నెలల పాలనలో అధికారుల సాయంతో అన్ని మండలాల్లో రోడ్లనిర్మాణం ప్రారంభించి, చాలావరకు పూర్తిచేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టామన్న ప్రత్తిపాటి.. బోయపాలెం %-% చెంగిజ్ ఖాన్ పేట మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు-ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కనీసం గ్రామాల రోడ్లపై కూడా తట్ట మట్టి వేయలేదని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు గ్రామస్తులంతా ఐక్యంగా ఒకతాటిపై నిలిచి అభివృద్ధికి సహకరించడాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. యడ్లపాడులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి నేషనల్ హైవేవరకు ఉన్న రోడ్డు విస్తరణ పూర్తయిందని, దానిపక్కనే డ్రైన్ల నిర్మాణ పనుల్ని నేడు ప్రారంభించామన్న ప్రత్తిపాటి.. ప్రజల సౌకర్యానికి ఇబ్బంది కలిగిస్తూ, కొందరు రోడ్లను ఆక్రమించడం సరికాదని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, రామారావు, వేంకట రత్తయ్య, పోపూరి రాఘవయ్య, నక్కా పోతురాజు, నక్కా కోటేశ్వరరావు, తోకల రాజేష్, సాధినేని సుధీర్, మురకుట్ల శ్రీధర్ కుమార్, కనపర్తి లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగేశ్వరరావు , కట్టా శ్రీహరి రావు, ఎమ్మార్వో విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత, సిఆర్డిఏ ఏఈ , అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు తమ స్వార్థ ప్రయోజానాలకోసం స్వామిభక్తిని పెంచి పోషించి, ప్రజాసమస్యల్ని విస్మరించారు : ప్రత్తిపాటి



ప్రజాసేవలో తమఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న నిస్వార్థపరులు ఆర్టీసి సిబ్బంది ..

రోగులను దేవుళ్లలా చూసుకుంటున్న సంస్థ శంకర కంటి ఆసుపత్రి.

ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కంటి వైద్య శస్త్రచికిత్సల నిర్వహణ, పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో శంకర కంటి ఆసుపత్రి విశేషకృషి చేస్తోందని, ప్రయాణికుల్ని సకాలంలో గమ్యస్థానాలకు చేర్చడంలో ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఆర్టీసీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి ఆర్టీసీ సిబ్బంది, ప్రజలకోసం సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు

**కంటిచూపు లేకుంటే ఎన్ని ఉన్నా ఉపయోగం లేనట్టే..**

ఆర్టీసీ సిబ్బందికి ఉచిత వైద్యసేవలు అందించేందుకు ప్రముఖ ఆసుపత్రులు చొరవ చూపాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న 37వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి.. రోగులను దేవుళ్లలా చూసే ఏకైక వైద్య సంస్థ శంకర కంటి ఆసుపత్రి మాత్రమేనన్నారు. పేదల్ని ప్రేమించాలన్న సత్యసాయి భోధనల్ని ఆచరణలో అమలు చేస్తున్న శంకర కంటి ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యసిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కంటిచూపు లేకుంటే ఉన్ని ఉన్నా ఉపయోగం లేదన్న ప్రత్తిపాటి.. కళ్లను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల విజయవంతంలో కంచర్ల శ్రీనివాసరావు పాత్ర ఎంతో ఉందన్నారు.

**బస్టాండ్ అభివృద్ధి పనులు అంచనాలు వెంటనే రూపొందించండి..**

ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారం, బస్టాండ్ ఆధునికీకరణ అభివృద్ధి విషయంలో తానెప్పుడూ ముందే ఉంటానన్న ప్రత్తిపాటి.. అభివృద్ధి పనుల అంచనాల్ని త్వరగా సిద్ధం చేయాలని స్థానిక ఆర్ ఎం కు సూచించారు. డీఎంతో చర్చించి వీలైనంత త్వరగా బస్టాండ్ అభివృద్ధి పనుల్ని ప్రారంభిద్దామని కార్మిక పరిషత్ నాయకులకు ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

**గత పాలకులు స్వామి భక్తికి పెంచిపోషించి... ప్రజాసమస్యలు విస్మరించారు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తమ విలాసాలు, రాజభోగాల కోసం సత్కారాలు, పొగడ్తలనే విషసంస్కృతితో కూడిన స్వామి భక్తిని పెంచి పోషించారన్నారు. పేదల సంతోషంలో తన ఆనందాన్ని వెతుక్కునే నిస్వార్థ నాయకుడైన చంద్రబాబు పాలనలో ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు స్థానం లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కూటమిప్రభుత్వంలో అలాంటి వాటికి స్థానం లేదన్న ఆయన.. పేదలకు సేవ చేసేవారు.. వారి కడుపు నింపేవారంటే తమకు ఎప్పుడూ అభిమానమేనని, సూచించారు. పేదల మనసుల్లో స్థానం పొందడాన్ని మించిన సత్కారం.. సన్మానం. సంతృప్తిని మించింది ఏదీ ఉండదనే వాస్తవాన్ని అభిమానులు, పార్టీశ్రేణులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు , కెల్లంపల్లి ఆచయ్య, పావులూరి వెంకటేశ్వర్లు , ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, డీఎం రాంబాబు, డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్టీసీ ప్రెసిడెంట్ ముప్ప సుబ్బారావు, సెక్రెటరీ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఆధ్మాత్మిక యోగి సత్యసాయి : ప్రత్తిపాటి

సత్యసాయి శతజయంతి వేడుకల్ని చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆ మహానీయునికి అందించిన చిరు గౌరవం



**చిలకలూరిపేట నవంబర్ 23( అఖండ భూమి న్యూస్):** భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల వేళ ఆయన చూపిన సేవామార్గం ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడటం, పాలకులకు ఆదర్శంగా నిలవడం మనకెంతో గర్వకారణమని, అనంతపురం ప్రజలకు ఉచిత తాగునీరు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్యాన్ని అందించిన మహనీయుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. ప్రేమ, కరుణతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో గొప్పస్థానం సంపాదించిన ఆధ్మాత్మిక రూపంగా సత్యసాయి నిలిచారని ప్రత్తిపాటి కొనియాడారు. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాబా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, తన సందేశం వినిపించారు. ప్రేమించడం, ప్రేమించబడటమే మానవాళికి ఇచ్చే గొప్ప గౌరవంగా తన బోధనల్ని విశ్వవ్యాప్తం చేసిన సత్యసాయిబాబా సేవల్ని ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. సత్యసాయి భోధనలు విశ్వశాంతికి మార్గం చూపాయని, అలాంటి గొప్ప వ్యక్తి శతజయంతి ఉత్సవాల్ని జాతీయ, అంతర్జాతీయప్రముఖుల సమక్షంలో కూటమిప్రభుత్వం రాష్ట్రపండుగగా ఘనంగా నిర్వహించిన ఖ్యాతి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకే దక్కుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో అయ్యప్ప స్వాముల పడిపూజ

శ్రీనివాస్ జి.స్వామి లక్ష్మీ దంపతులు




**పిట్టలవాని పాలెం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరులో శ్రీనివాస్ జి.స్వామి లక్ష్మీ దంపతుల చేతుల మీదుగా పిట్టు శ్రీనివాసరెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు పూజలో అయ్యప్ప స్వాములు వెంకటేశ్వర స్వాములు భవానీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం జరిగిన బిక్ష కార్యక్రమంలో సివిల్ స్వాములు కూడా పాల్గొని దాత కుటుంబాన్ని ఆశీర్వదించటం జరిగింది. కార్యక్రమంలో గురు స్వామి వాలి నరసింహ మూర్తి రెడ్డి పంతులుగార్లు యడవల్లి తరుణ్ బాబు నల్లూరి శివ సుబ్రహ్మణ్యం గార్లు డాక్టర్ ఫజల్ రెహమాన్ స్వాములు అక్కల శ్రీనివాస్ రెడ్డి, కావూరి సాంబిరెడ్డి ఉదయ్ రెడ్డి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం మన భోజన మహొూత్సవం

సింగా ప్రసాద్






**యర్రగొండపాలెం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ భవనం లో జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం మన భోజన మహొూత్సవం కార్యక్రమంలో పాల్గొని మాదిగ జాతి యొక్క గొప్పతనాన్ని మరియు వారు చేసిన త్యాగలను గురించి కొనియాడారు..అంతే గాక నియోజకవర్గంలోని మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు అని మరియు నియోజకవర్గం లోని మాదిగ యువకులు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని. ఇటువంటి కార్యక్రమాలు రాబోయే కాలంలో మరెన్నో జరగాలి అని నియోజకవర్గం లోని మాదిగలు ఐక్యమైతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని నియోజకవర్గ దళిత నాయకులు సింగా ప్రసాద్ కొనియాడారు.

## ప్రజా నాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వీరే...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజానాట్యమండలి ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ పాల్గొన్నారు. కళాకారులు లేకుండా దేశంలో ఏం సాధ్యం కాలేకపోయిందని అద్దం పట్టే విధంగా చూపించి అటువంటి కలలో దాగి ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి కలను పాలకులు విస్మరిస్తున్నారు అని అన్నారు. కళాకారుల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరం ప్రజానాట్యమండలి నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా దేవి సింగ్, కో కన్వీనర్ బుగ్గ రాములు, కమిటీ సభ్యులుగా భీమానాయక్ ,పి రమేష్ డి రాజమణి కే రాజనర్సు కే ఎల్లయ్య ఎల్ అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి ...

- శ్రీ లలితా మహా త్రిపుర సుందరి దేవి ఆలయ అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ,..

కామారెడ్డి ఎన్జీవోస్ కాలనీలోగల,శ్రీవారహి రాజశ్యామలా ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** సమేత-శ్రీలలితామహాత్రిపురసుందరీదేవి-ఆలయ,అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలని ఆలయ అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ కోరారు. ఆదివారం ఆలయ పనులలో'భాగంగా, అమ్మవారి దేవాలయము ముందు స్లాబు పనుల ప్రారంభమునకు అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ, ప్రవీణ్-శర్మ, దేవాలయకమిటీ అధ్యక్షులు సిద్ధిరెడ్డి, కార్యదర్శి దామోదర్, కోశాధికారి శ్రీనివాస్, -భక్తులు,దాతలు, అతిథులుగా ప్రముఖ వేదపండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమము నిర్వహించారు. వారాహి - రాజ్యశ్యామల లలితా త్రిపుర సుందరి క్షేత్ర అభివృద్ధి పనులలో భక్తులు తమ వంతు సేవచేసుకో గోరేవారు అర్చకులను, కమిటీ నీ ప్రదించాలని అర్చకులు తులను ఈ సందర్భంగా కోరారు.


## విహార యాత్రకు బయలుదేరిన జెడ్పిహెచ్ఎస్ గొల్లవిడిపి విద్యార్థులు

ఎంఈఓ ఆంజనేయులు



**యర్రగొండపాలెం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** జెడ్పిహెచ్ఎస్ గొల్లవిడిపి విద్యార్థులు సుమారు 50 మంది విద్యార్థులు హెచ్ఎం , టీచర్లు బయలుదేరగా ఎంఈఓ ఆంజనేయులు బస్సు కు జండా ఊపి ప్రారంభించారు. విహార యాత్రలు విద్యార్థులకు విజ్ఞానం తో పాటు సృజనాత్మకత, ఉల్లాసం, సైన్స్ పట్ల ఆసక్తి కలిగిస్తాయని ఎంఈఓ అన్నారు, విజ్ఞాన యాత్రకు వెళ్ళిన విద్యార్థులు ,సింగరకొండ..చారిత్రక భవనాసి చెరువు,మద్ది పాడు ప్రాజెక్ట్,బంగాళాఖాతం కొత్తపట్నం బీచ్. లాంటి ప్రదేశాలు చూసి సంతోషంచారనీ ఆయన తెలిపారు. హెచ్ యమై బాలు నాయక్ మాట్లాడుతూ ఇది విద్యార్థులకే కాక టీచర్ల కూడా ఙ్ఞనం వినోదం కలిగిస్తాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెన్నయ్య, చైర్మన్, ఉపాధ్యాయులు నాగేశ్వర నాయక్, కలామ్, విజయలక్ష్మి, ఆంజనేయులు యోసోబు, విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## సీఎం రమేష్ తల్లి గారికి సంతాపం తెలిపిన నాతవరం బిజెపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి స్వర్గస్తు లైనందున భారతీయ జనతా పార్టీ నాపవరం నాయకులు కార్యకర్తలు సంతాపం తెలియజేశారు సీఎం రమేష్ గారి తల్లి గారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు సీఎం రమేష్ గారికి వారి కుటుంబ సభ్యులకు నాతవరం మండల బిజెపి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## పత్రి బ్రదర్స్ అభయ దుర్గ ఇరానీ ఫ్రాంచైజీని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**ప్రత్తిపాడు,( అఖండభూమి న్యూస్ నవంబర్ 23):** ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.ఆదివారం ప్రత్తిపాడులో ప్రముఖ బిల్డర్,కార్మిక సంఘ నాయకులు పత్రి రమణ కుమారులు పత్రి వీర కుమార్,పత్రి దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసిన ఇరానీ టీ టైం షాప్ ని ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.పత్రి బ్రదర్స్ ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు,విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి యాళ్ల జగదీష్,సి హెచ్ సి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,కూటమి నాయకులు యాళ్ల విశ్వేశ్వరావు,యర్రాబత్తుల గోవింద్ నాయుడు,శెట్టిబత్తుల వీరబాబు,గాబు కృష్ణమూర్తి,ముత్యాల రాంబాబు,మెల్లిపాక నాగబాబు,రావూరి తాతాజీ ల్,సాదనాల లక్ష్మీబాబు,పత్రి రమణ కుటుంబ సభ్యులు గౌరీసు,అచ్చారావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి



**యర్రగొండపాలెం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా ఆదివారం యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించిన రెవెన్యూ అధికారులు.

అఖండ భూమి

సోమవారం 24 - 11 - 2025

# విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సార్వత్రిక అధ్యయన కేంద్రంలో ఆదివారం సార్వత్రిక విశ్వవిద్యాలయ డైరెక్టర్ వై. వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు సులభ పద్ధతిలో ఉత్తీర్ణత సాధించే విధంగా మెలుకువలను బోధించారు. రెగ్యులర్ డిగ్రీ అందుబాటులో లేని ప్రతి విద్యార్థి ఓపెన్ డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్లకు దేశానిర్దేశం చేశారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఇంచార్జి ప్రసాద్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల వృద్ధులకు అవ్వకు బువ్వ

-54 మంది కి ఉచితంగా ఐదు కిలోల బియ్యం..

-రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాన్దేష్ శ్రీనివాస్ నిరుపేదలకు తన వంతుగా ఏదైనా సహాయం చేయాలని ఉద్దేశంతో రక్ష స్వచ్ఛంద సేవ సంస్థను స్థాపించి సభ్యులను ఏర్పాటు చేసుకొని అవ్వకు బువ్వ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు, పేద వృద్ధులకు ప్రతి నెల ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తూ మన్ననలు పొందుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని రెండవ వార్డు విద్య స్కూల్ ఆవరణలో స్వచ్ఛంద సేవ సభ్యులతో కలిసి 54 మంది నిరుపేద వృద్ధులకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా అతి నిరుపేద వృద్ధులకు ఆకలి తీర్చడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రక్షా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవర్, ఉపాధ్యక్షుడు జిందం నరహరి, విద్య గోపికృష్ణ పట్వారి, కోశాధికారి గోనే శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బేతు గంగాధర్, తులసిపట్వారి, మీరా శ్రావణ్, సభ్యులు మొక్కల సాయినాథ్, గోక శరత్, ఖోడే శ్రీనివాస్, విష్ణు, సాయి, కళ్యాణ్, రాజేష్, సంజీవ్ తదితరులు ఉన్నారు.

# సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలు

ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని



**చెరుకుపల్లి నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం లో సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సత్య సాయి బాబ జయంతి వేడుకలు సందర్భంగా ఎంపీడీఓ షేక్ మెహబూబ్ సుభాని మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బోధించారు. జన్మదిన వేడుకలు: సత్య సాయి బాబా 100వ జయంతి నవంబర్ 23, 2025న జరుపుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించింది. సత్య సాయి బాబా అన్ని మతాల ఐక్యతను నొక్కిచెప్పారు మరియు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బోధించారు.

**భక్తుల నివాళి:** ఈ సందర్భంగా భక్తులు ఆయనకు నివాళులర్పిస్తూ, ఆయన బోధనలను స్మరించుకుంటున్నారు. విద్య యొక్క అంతిమ లక్ష్యం ప్రేమ అని ఆయన చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ, ప్రేమ, సేవ, ధర్మం మన జీవితాలలో మూలస్తంభాలుగా నిలిచేలా ప్రతిజ్ఞ చేస్తున్నారు. ముందుగా సత్య సాయి బాబ పఠం కు పూల మాల వేసి నమస్కారం చేసుకొన్నారు. ఈ కార్యక్రమం లొ డిప్యూటీ ఎంపీడీవో కే జి ఎ శ్రీనివాస్, పాల్గొన్నారు


# శ్రీశైలం దేవస్థానం లో బయలు వీరభద్ర స్వామికి వెండి కిరీటం విరాళం



**శ్రీశైలం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యంసుబ్రమణ్యం, శ్రీశైలం వారు శ్రీ బయలు వీరభద్రస్వామివారికి అలంకరింపచేసేందుకు వెండికిరీటం,రెండువెండికర్ణాలు, రెండు వెండి నేత్రాలను విరాళంగా సమర్పించారు. వీటి బరువు 1,కేజీ 230 గ్రాములు అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలోదాత వీటినిఅమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయస్వామి, అర్చకస్వాములు, వేదపండితులు, పర్యవేక్షకులుగంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ ఎం.సావిత్రికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను,ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంది,ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు, నవంబర్ 23(అఖండ భూమి న్యూస్):** భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో నూతనంగా నిర్మించిన ఎస్టీయూ విద్యా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి, సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే అన్నారు.ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉంటే వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఆదర్శవంతులుగా తయారవుతారని, తద్వారా మంచి సమాజం నిర్మితమవుతుందన్నారు. 2019కి ముందు ఎస్టీయూ వారు తనను కలసి భవన నిర్మాణం కోసం స్థలం ఇవ్వాలని కోరారని అప్పట్లో స్థలం మంజూరు చేసి రూ.5లక్షల గ్రాంట్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో ఆ గ్రాంట్ బుట్టదాఖలా అయిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్టీయూ వారు కలిశారని స్థలాన్ని అద్భుతమైన భవనంగా మలిచిన ఎస్టీయూ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి రూ.1లక్ష విరాళం ఇచ్చిన ఆలమూరు శ్రీమంతుడు వంటిపల్లి పాపారావును ఎమ్మెల్యే అభినందించారు. అలాగే రూ. 3లక్షల ప్రభుత్వ గ్రాంటు మంజూరుకు కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ సంఘం నాయకులు సైతం భవన నిర్మాణానికి స్థలం మంజూరు కోరారని, ఇప్పుడే గ్రామ పెద్దలతోనూ, అధికారులతోనూ ఆ అంశంపై మాట్లాడటం జరిగిందన్నారు. ఎస్టీయూ జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ మాదే రాజగోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

# బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట, నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** డివైఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, తాడువాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బొంత శ్రీనివాస్ రెడ్డి 18వ వర్ధంతిని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంత శ్రీనివాస్ రెడ్డి డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా, మునగాల మండలం తాడువాయి గ్రామ సింగిల్ విండో చైర్మన్ గా పనిచేస్తూ నిరుద్యోగ యువతీ, యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న బొంత శ్రీనివాస్ రెడ్డిని కసాయి కాంగ్రెస్ గుండాలు అతి దారుణంగా హత్య చేశాయని అన్నారు. హత్యల ద్వారా ప్రజా ఉద్యమాలను, ప్రజా పోరాటాలను ఆపలేరని అన్నారు. కమ్యూనిస్టులపై దాడులకు పాల్పడిన ఏ ప్రభుత్వము బ్రతికి బట్ట కట్ట లేదన్నారు. కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పేదలకు కూలి పెరిగిన, రైతులకు గిట్టుబాటు ధర వచ్చిన, కార్మికులకు వేతనాలు పెరిగిన, దళితులకు ఆత్మగౌరవం వచ్చిందన్న, వృత్తిదారులకు హక్కులు వచ్చాయంటే అది ఎర్ర జెండా ద్వారానే సాధ్యమైందన్నారు. కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పనిచేసేది కమ్యూనిస్టులేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు మరో పోరాటాన్ని నిర్మిస్తామని అన్నారు. నేటి యువత బొంత శ్రీనివాస్ రెడ్డి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, నాయకులు పంతంగి గోపయ్య పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మహిళలందరికీ నాణ్యమైన చీరల పంపిణీ

మహిళలను కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా



**సూర్యాపేట, నవంబర్ 23 (అఖండ బూమి న్యూస్):** మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రెండు సంఘ బంధాలకు సంబంధించి 88 స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 880 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అదే విధంగా వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేయడంతో పాటు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు నాసిరకం చీరలు పంపిణీ చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో తయారైన నాణ్యమైన సిల్క్, కాటన్ చీరలను మహిళకు అందించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. ప్రతి మహిళను కోటేశ్వర్లను చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీబీకేలు డి. హేమలత,ఎన్. సరిత, మహిళ సంఘాల సభ్యులు సూరారపు మంజుల, చెరుమళ్ళ పద్మ, సుంకరి నాగమ్మ, ఆలేటి సునీత, నిర్మల, దాసరి నరసయ్య, కాంపాటి రమేష్, బసవరాజు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్వారీపై ఫిర్యాదు చేసినందుకు బెదిరింపులు! ౹ బాధితురాలి ఇంటికే వెళ్లి కంప్లైంట్ వెనక్కి తీసుకోమని హెడ్ కానిస్టేబుల్ ఒత్తిడిబీ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఘాటుగా హెచ్చరిక



**రంపచోడవరం, నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం మెటల్ క్వారీ అక్రమ కార్యకలాపాలతో గ్రామస్తులు నష్టపోతున్న నేపథ్యంలో, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తున్న బాధితులపై ఒత్తిడులు, బెదిరింపులు ఆగడం లేదు. ఇప్పటికే క్వారీ నిర్వాహకులతో కుమ్మక్కైన కొందరు గ్రామస్తులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి, బాధితురాలి కుటుంబాన్ని గ్రామ బహిష్కరణకు గురిచేయడం ప్రాంతంలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ వివాదంపై బాధితురాలు రంపచోడవరం పోలీస్ స్టేషన్ నుంచీ ఐటీడీఏ, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా ఎస్పీ వరకు సహ పైస్థాయి అధికారులందరికీ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పరిణామాలు మరింత ఆందోళన కలిగించేలా మారాయి. పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్ బాధితురాలి ఇంటికే (దిరిసినపల్లి) నేరుగా వెళ్లి ౹ "క్వారీ గురించి చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకో లేదంటే నీకు ఏదైనా జరగవచ్చు" అని బహిరంగంగా బెదిరించాడని బాధితురాలు తెలిపింది. ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అతను మాట్లాడుతూ "న్యాయం కోసం పోరాడుతున్న ఆదివాసి కుటుంబాన్ని బెదిరించడం అసహ్యం. క్వారీ నిర్వహణతో జతకట్టిన పోలీసు సిబ్బంది బెదిరింపు చర్యలను ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుంది. ఆ హెడ్ కానిస్టేబుల్ పూర్తి వివరాలను సేకరించి, బాధితురాలి పక్షాన ఉన్నతాధికారులకు వెంటనే ఫిర్యాదు చేస్తాం. ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టము" అని హెచ్చరించారు.

**అలాగే ఆయన మరింత స్పష్టం చేస్తూ**

"క్వారీ కారణంగా నష్టపోతున్న బాధితులు ఎవరూ బెదిరింపులకు భయపడవద్దు. న్యాయం కోసం నిలబడే ప్రతి ఆదివాసి వెన్నంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ నిలుస్తుంది. ఈ కేసు పై పోలీస్ శాఖ మరియు ఇతర ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. కేసు విషయం ఇప్పుడు అధిక ప్రతిస్పందన సృష్టించింది. క్వారీ యాజమాన్యం, పోలీసుల పాత్రపై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

# తాసిల్దార్ కార్యాలయంలో సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలు





ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షులు పోట్ల గోవిందు

ప్రేమతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఆధ్యాత్మిక యోగి సత్యసాయి బాబానే అన్న గోవిందు

**పుల్లల చెరువు నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సత్య సాయి బాబా 100 వ శత జయంతి ఉత్సవాలలో భాగంగా పుల్లలచెరువు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు నిర్వహించిన జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగ పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్లగోవిందుని ఆహ్వాన పరిచారు. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొని బాబా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల వేళ ఆయన చూపిన సేవామార్గం ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడటం, పాలకులకు ఆదర్శంగా నిలవడం మనకెంతో గర్వకారణమని, అనంతపురం ప్రజలకు ఉచిత తాగునీరు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్యాన్ని అందించిన మహనీయుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని ఆయన తెలిపారు. ప్రేమ, కరుణతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో గొప్పస్థానం సంపాదించిన ఆధ్యాత్మిక రూపంగా సత్యసాయి నిలిచారని గోవింద్ కొనియాడారు. అలాగే మండల ఎమ్మార్వో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమించడం, ప్రేమించబడటమే మానవాళికి ఇచ్చే గొప్ప గౌరవంగా తన బోధనల్ని విశ్వవ్యాప్తం చేసిన సత్యసాయిబాబా సేవల్ని ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకటేశ్వరరావు సూచించారు. సత్యసాయి భోధనలు విశ్వశాంతికి మార్గం చూపాయని, అలాంటి గొప్ప వ్యక్తి శతజయంతి ఉత్సవాల్ని జాతీయ, అంతర్జాతీయప్రముఖుల సమక్షంలో ప్రభుత్వం నిర్వహించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల ఎమ్మార్వో వెంకటేశ్వరరావు , మండల టిడిపి అధ్యక్షుడు పోట్ల గోవిందు, మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు, నీటి సంఘం అధ్యక్షులు మేడికొండ కె కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు కృష్ణ, హై స్కూల్ చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య, మైనార్టీ అధ్యక్షులు షేక్ బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఎస్.టి కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జిరెడ్డి దంపతుల ఘన సత్యనారాయణ స్వామి వ్రతం ఆలయ పరిసరాల పరిశీలన, గిరిజనుల అభ్యున్నతికి దేవుని విన్నపం






**రంపచోడవరం, నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ఆదివారం నాడు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పవిత్ర పుణ్యక్షేత్రం ఈ రోజు భక్తి భావంతో కళకళలాడింది. రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ శ్రీ సొళ్ళ బొజ్జిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థానాన్ని దర్శించుకోవటంతో ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న వెంటనే దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు రెవిన్యూ శాఖ అధికారులు చైర్మన్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంగళ వేదోచ్చరణ మధ్య చైర్మన్ , కుటుంబ సభ్యులు అందరూ భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించుకున్నారు. వ్రతం అనంతరం శ్రీ సొళ్ళ బొజ్జిరెడ్డి ఆలయ పరిసరాలను సవివరంగా పరిశీలించి, ఆలయం అభివృద్ధి కార్యక్రమాలపై తెలుసుకున్నారు. ఆలయాన్ని అంతటిని చుట్టూతా సందర్శిస్తూ అక్కడి శ్రద్ధ, భక్తి, నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "షెడ్యూల్ ప్రాంతాల్లో నివసించే గిరిజనులందరి అభ్యున్నతి, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. గిరిజనుల జీవితాల్లో మరింత వెలుగు నింపాలని, ఆరోగ్యంవిద్యజీవన ప్రమాణాలు మెరుగుపడాలని సత్యనారాయణ స్వామి వారి కరుణ ప్రసాదం మనందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని భక్తి భవంతో ప్రార్థించారు. కార్యక్రమంలో చైర్మన్ కుటుంబ సభ్యులు, దేవస్థానం అధికారులు, రెవిన్యూ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి, ఆధ్యాత్మికతతో నిండిపోయింది.

# సైబర్ నేరగాళ్ళ వలలో మల్లన్న భక్తులు

ఆన్లైన్ బుకింగ్ పేరిట మోసపోతున్న భక్తులు



AP Tourism Hotel - HARITHA SRISAILAM

3VC9+CX, Srisailam, Andhra Pradesh 518101, Srisailam , Andhra Pradesh,
Mobile: 7992107994 GSTIN: 37AADCA9817H1ZH PAN Number: AAKCS0495C

Invoice No.: 82 Invoice Date: 22/11/2025 Due Date: 23/11/2025

BILL TO
Krishna Murthy Kundapur Check In Date: 22th Nov Check Out Date: 23th Nov Mail Id; Krish1_m@Yahoo.Com Adult - 4 -2 Rooms 9845248493
Mobile: 7992107994
Place of Supply: Andhra Pradesh

SHIP TO
Krishna Murthy Kundapur Check In Date: 22th Nov Check Out Date: 23th Nov Mail Id; Krish1_m@Yahoo.Com Adult - 4 -2 Rooms 9845248493

| ITEMS | QTY. | RATE | AMOUNT |
|---|---|---|---|
| SUPER DELUXE ROOM including breakfast dinner and all taxes check in 22th November check out 23th November including Darshan VIP ticket with Pooja | 2 PCS | 7,975 | 15,950 |
| SUBTOTAL | 2 | | ₹ 15,950 |

TERMS AND CONDITIONS
1. Goods once sold will not be taken back or exchanged
2. All disputes are subject to [ENTER_YOUR_CITY_NAME] jurisdiction only

Total Amount ₹ 15,950
Received Amount ₹ 15,900
Balance ₹ 50
Total Amount (in words)
Fifteen Thousand Nine Hundred Fifty Rupees

**శ్రీశైలం నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు దేశం నలుమూల ల నుండి భక్తులు వస్తుంటారు. వసతి సదుపాయం కోసం ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తుగా ఆన్లైన్ బుకింగ్ చేసుకొని సులువుగా మల్లన్న దర్శనం చేసుకుంటారు. దీన్నే అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు మల్లన్న భక్తులను నిలువుగా దోచేస్తున్నారు. గతం లో శ్రీశైలం మల్లికార్జున సదన్ వసతి బుకింగ్ పేరిట కొన్ని వేల మంది భక్తులు మోసపోయారు. ఇప్పుడు ఏపీ టూరిజం హొటల్ హరిత శ్రీశైలం అనే బుకింగ్ తో మోసపోతున్నారు. అయితే బెంగుళూరు కు చెందిన ఆర్మీ ఆఫీసర్ తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు శ్రీశైలం చేరుకున్నారు. ఆన్లైన్ లో సుమారు 16 వేల రూపాయలు పెట్టి వసతి గదులను బుక్ చేసుకున్నారు. తీరా ఇక్కడికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి అక్కడికి చేరుకోగా అది ఫేక్ వెబ్సైటు అని తెలిసి భక్తులు లబోదిబోమని విలపిస్తున్నారు ఇది గమనించి శ్రీశైలం దేవస్థానం ఇటువంటి ఫేక్ ఆన్లైన్ బుకింగ్లను కట్టడి చేయాలని భక్తులు వాపోతున్నారు

# అఖండ భూమి తెలుగు దినపత్రిక ప్రారంభానికి టిడిపి నాయకుల హర్షం

## కర్నూలులో అఖండ భూమి, సీమకిరణం ప్రధాన కార్యాలయాలు ప్రారంభంలో వెల్దుర్తి టిడిపి నాయకులు.







**కర్నూలు, నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి సంచలన తెలుగు దినపత్రిక, సీమకిరణం ప్రధాన కార్యాలయాలు కర్నూలులో ప్రారంభమైన సందర్భంగా టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు టి. బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంతరెడ్డి కార్యక్రమానికి హాజరై పత్రిక ఆవిష్కరణకు విశేష ఆసక్తి చూపారు.

**ఎడిటర్లు ఎదగాలని ఆశీర్వచనం ౹ నాయకుల మద్దతు**

అఖండ భూమి తెలుగు దినపత్రిక ఎడిటర్ అండ్ పబ్లిషర్ మాసపోగు ఈశ్వరయ్య, సీమ కిరణం ఎడిటర్ అండ్ పబ్లిషర్ నజీర్ అహ్మద్ భాషలకు నాయకులు ఆశీర్వదిస్తూ వ్యాఖ్యానించారు. జర్నలిజం నిష్పాక్షికత, ప్రజల సమస్యలను వెలుగులో పెట్టే ధైర్యం రెండు దినపత్రికలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

**పత్రికారంగంలో కొత్త ప్రమాణాలు సృష్టించాలని అభిలాష**

అఖండ భూమి దినపత్రికతో పాటు రెండు పత్రికలు ఆర్థికంగా, సామాజికంగా అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు. నిజాయితీతో కూడిన వార్తల ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకోవాలని, పత్రికారంగంలో కొత్త మార్గాలు సృష్టించాలని ఆశించారు.

# అఖండ భూమి, సీమకిరణం తెలుగు దినపత్రికల ప్రధాన కార్యాలయం ఘనంగా ప్రారంభం





**అఖండ భూమి దినపత్రిక అంచలంచలుగా ఎదగాలి.. టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు.**

**కర్నూలు, నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు నగరంలో అఖండ భూమి సంచలన జాతీయ తెలుగు దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని టిడిపి సీనియర్ నాయకులు, వెల్దుర్తి మండలానికి చెందిన బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు అఖండ భూమి, సీమకిరణం దినపత్రికల ప్రధాన కార్యాలయం ఆదివారం ప్రారంభించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియా సామాజిక బాధ్యతను ప్రశంసిస్తూ, ప్రజల పక్షాన నిజాలు చెప్పే పత్రికలు ఎప్పటికీ నిలబడతాయని అభిప్రాయపడ్డారు.

**జర్నలిజం ప్రజాస్వామ్యానికి వెన్నెముక ౹ సుబ్బరాయుడు వ్యాఖ్యలు**

సమాజ సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తేవడం జర్నలిజం అసలైన ధర్మమని పేర్కొంటూ, అఖండ భూమి తెలుగు దినపత్రిక ఆ ధార్మిక చరిత్రను నిలబెడుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. అక్షరాలకు అక్షరాభిషేకం చేసే మీడియా వర్గాలకు అభినందనలు తెలుపుతూ, సమాచార విప్లవానికి అఖండ భూమి కొత్త దశను ప్రారంభించిందని అన్నారు.

**అఖండ భూమి ఎదుగుదలకు శుభాకాంక్షలు**

అఖండ భూమి పత్రిక చాటుగా కాకుండా అంచెలంచెలుగా వేగంగా ఎదిగి, ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. నిజాయితీ, పారదర్శకత, ప్రజా సమస్యలపై విలువైన వార్తలతో అఖండ భూమి తెలుగు పత్రికారంగంలో కొత్త ప్రమాణాలు సృష్టిస్తుందన్నారు.

## జనసేన క్రియాశీల కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ చేసిన నాగబాబు



**గొలుగొండ అనకాపల్లి జిల్లా నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన గొలుగొండ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు పాసంబిల్లి చిరంజీవి భార్య దుర్గాభవానీకి ఆదివారం మంగళగిరిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్కును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గొప్ప మనస్సుతో ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైడి

-సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లకు ఆహ్వానం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంజూరు చేయించిన మంజూరు చేయించిన 2 కోట్ల 40 లక్షల నిధులతో ఎస్సీ బాలుర వసతి గృహా నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో తను మాట్లాడడం వల్లే ఎస్సీ బాలుర వసతి గృహం మంజూరు అయిందని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధి ముఖ్యమన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు నూతన మోటర్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం వివక్ష కాకుండా దయ చూపాలన్నారు. నిధుల కోసం ప్రతి మంత్రి గడప ఎక్కానన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ అంటే ఎంతో గౌరవం అన్నారు. గత ఎమ్మెల్యే రౌడీయిజంకు భయపడలేదని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాకేష్ రెడ్డి అంటే పార్టీలకు అతీతంగా ఇష్టపడే వ్యక్తి అని కొనియాడారు. రాకేష్ రెడ్డి కోరినట్టు ప్రభుత్వ గెస్ట్ హౌస్, ఆర్టీసీ డిపో పై సీఎం గారితో, ఇన్చార్జి మంత్రి సీతక్కతో మాట్లాడి మంజూరయ్యే విధంగా చూస్తానని అన్నారు.

# అక్రిడేషన్‌పై కొత్త కుట్ర.?

**దగా పడ్డ జర్నలిస్టులు..**

**అడ్డగోలుగా అక్రిడేషన్ షరతులు... !? అంటూ సూటుగా ప్రశ్నించిన ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం,రాజా**

**సమాజంలో నాలుగోవ స్తంభంగా పిలవబడే మీడియాకు ఇచ్చే విలువ అదేనా....!!**

సీఎం డిప్యూటీ సీఎం మంత్రి మండలి దృష్టికి తీసుకువెళ్లడానికి సిద్ధం అయిన - ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది..?? ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్రంలోని అక్రిడేషన్ గందరగోళాన్ని, చిన్న పత్రికల పై జరుగుతున్న "దౌర్జన్యాత్మక" విధాన మార్పులను, ఎంపానెల్‌మెంట్ పేరుతో జరుగుతున్న దారుణాన్ని లోతుగా పరిశీలించింది. రాష్ట్రవ్యాప్తంగా 600 స్థానిక చిన్న స్థాయిలో సర్క్యులేషన్ ఉండే పత్రికలకు ఎంపానెల్ లేదని, అక్రిడేషన్ లకు మొండిచెయ్యి చూపించిందని 600 స్మాల్ న్యూస్ పేపర్స్ లో పనిచేస్తున్న రిపోర్టర్లకు తీరని అన్యాయం చేసిందని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా ఆవేదన వ్యక్తం చేశారు అసలే చాలి చాలని బ్రతుకులతో ప్రింటింగ్ ఖర్చులకు కూడా నోచుకోక, బయట నుంచి యాడ్స్ రూపంలో ఆదాయం లేక అవస్థలు పడుతున్న చిన్న పత్రికలపై కనికరం చూపలేకపోతున్న ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ (ఐ అండ్ పి ఆర్)...!! కమిషనర్ లు మారుతున్నారు, నిర్ణయాలు,మారుతున్నాయి...మరి జర్నలిస్టుల జీవితాలను పట్టించుకునే వారు ఎవరు.? అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా సూటిగా ప్రశ్నించారు రెగ్యులారిటీ, సర్క్యులేషన్ ఉండి, ఈఫైలింగ్ ఆడిట్ రిపోర్ట్స్ సక్రమంగా ఉంటే గత ప్రభుత్వాలు గుర్తించి స్టేట్ హెడ్ క్వార్టర్ అక్రిడేషన్లు మంజూరు చేశారు. స్టేట్ హెడ్ క్వార్టర్స్ లో ఇవ్వాల్సిన అక్రిడేషన్ లను సైతం జిల్లాలకు ముట్టచెప్పి ఎంప్యానెల్మెంట్ లేకుంటే ఇవ్వము అనడం ఎంతవరకు సబబు అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా సూటిగా ప్రశ్నించారు

**అడ్డగోలుగా అక్రిడేషన్ షరతులు..?**

గతంలో ఏ ప్రభుత్వం పెట్టని ప్రమాణాలు%ౌ% ఏ జీవోలో లేని కొత్త అడ్డంకులు గత పదేళ్ళుగా అమలుకాలేని షరతులు%ౌ% ఎక్కడా ప్రస్తావించని ఎంపానెల్ అవసరం. అన్నీ ఒక్కసారిగా ఇప్పుడే 'తెలుసుకున్నట్టు' ఐ పీఆర్ శాఖ చర్యలు ఆశ్చర్యమే కాదు..అనుమానాలకు తావిస్తుంది ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపానెల్ లేదు కాబట్టి అక్రిడేషన్ లేదు అన్న ఒక్క లైన్‌తో 600కి పైగా చిన్న పత్రికలను తొలగింపు జాబితాలో పెట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా పేర్కొన్నారు చిన్న పత్రికలు ప్రభుత్వ ప్రకటనలు తీసుకోవు. ఎంపానెల్ చేయించుకోలేని ఆర్థిక స్థితి. అయినా ఎంపానెల్ లేకుంటే అక్రిడేషన్ ఎందుకు అనేది సమాచార అధికారుల ఆలోచనగా ఉందని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా పేర్కొన్నారు ఎంపానెల్‌మెంట్ అనేది అసలు ప్రకటనలు పొందడానికి రూపొందించిన పద్ధతి. అది ఒక ఆర్థిక వేదిక. అక్రిడేషన్ మాత్రం జర్నలిస్ట్‌కు ఒక గుర్తింపు ఒక గౌరవం ఒక భద్రత. కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ఈ రెండు వ్యవస్థలను కలిపి, అర్థంలేని అడ్డంకులను సృష్టిస్తోంది. ఎంపానెల్‌మెంట్ లేకపోతే అక్రిడేషన్ లేదని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా మీడియా సమావేశంలో వెల్లడించారు కానీ ఎంపానెల్‌మెంట్ అవకాశమే లేని చిన్న పత్రికలు ఏం చేయాలి? ప్రకటనలు ఇచ్చేది సమాచార శాఖ కాబట్టి , ఎంపానెల్ చెయ్యకపోయేది కూడా సమాచార శాఖ కాబట్టి%ౌ% మరి తప్పు ఎవరిది..? చిన్న పత్రికలదా..? ఈ పత్రికలు ప్రభుత్వానికి భారం కావు. పత్రికలకు ఎంపానెల్ ఇవ్వకపోవడం సమాచార శాఖ నిర్ణయం, కానీ దాని పరిణామాలన్నీ జర్నలిస్టులు భరించడం ఎంతవరకు న్యాయం అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా సూటుగా ప్రశ్నించారు..?

**ప్రభుత్వ ప్రకటనల కోసం ఉండే జూాపూా/జదీజ ఎంపానెల్‌మెంట్ని,**

ఇప్పుడు అక్రిడేషన్ కి అడ్డంకిగా పెట్టడం, చిన్న పత్రికల మెడపై కత్తి పెట్టినట్టే. ఇందులో ప్రభుత్వం ఏమి కోల్పోతుంది?. సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా సూటుగా ప్రశ్నించారు ఎంపానెల్‌మెంట్ లేకున్నా చిన్న పత్రికలకు ప్రభుత్వ యాడ్స్ రాలేవు. అయితే అక్రిడేషన్ ఎందుకు ఆపాలి? ఇది శిక్షనా? లేక వివక్షా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వ వ్యవస్థలో ఒక్క అధికారి ముందుకు రావడం లేదని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు

**కొత్త వెబ్సైట్ పాత సమస్యలకు కొత్త గందరగోళం..??**

సమాచార శాఖలో పూర్తి అయోమయం.. అధికారులకే తెలియని నియమాలు, జర్నలిస్టులు బలి పశువులును చేస్తున్నారు.. కొత్త పోర్టల్ క్రియేట్ చేసారు. కానీ అందులో స్టేట్ %జం% జిల్లా అప్లికేషన్ క్లారిటీ లేదని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా పేర్కొన్నారు, పత్రిక యాజమాన్యం డీటెయిల్స్ కనిపించడం లేదని డాక్యుమెంట్ అప్లోడ్ అవ్వట్లేదు. ఎన్ని రోజుల్లో వెరిఫికేషన్ అవుతుందో సమాచారం లేదు. స్మాల్, మీడియం పేపర్స్ ఎడిటర్లు జిల్లా సమాచార శాఖ కార్యాలయం చుట్టూ, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం, రాజా పేర్కొన్నారు అధికారులు అనుమతులు ఇవ్వడానికి కాదు, కన్ఫ్యూజ్ చేయడానికి మాత్రమే ఉన్నట్లే వ్యవస్థ తయారైంది ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు గత ప్రభుత్వంలో అక్రిడేషన్ సర్క్యులేషన్, రెగ్యులర్టి ఈ-ఫైలింగ్, ఆడిట్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఇచ్చారు. అదే ఇప్పుడు..? సర్క్యులేషన్, రెగ్యులారిటీ ఉన్నా పనికిరాదని ఈ ఫైలింగ్ ఉన్నా పనికిరాదని, రిజిస్ట్రేషన్ ఉన్నా పనికిరాదని, గతంలో వచ్చిన స్టేట్ హెడ్ క్వార్టర్ అక్రిడేషన్ ఉన్నా పనికిరాదని. ఎందుకంటే ఒక కొత్త పదం వచ్చిందని ఎంపానెల్". కానీ ఇక్కడ నిజం ఏమిటంటేఎంపానెల్ అనేది పత్రికలకు ప్రకటనలు ఇవ్వడానికి ఉపయోగించే వ్యవస్థ. అది అక్రిడేషన్‌కు ఎక్కడా సంబంధం లేదు. గత చట్టాలు, జీవోలు, కేంద్ర మార్గదర్శకాలు ఎక్కడా "ఎంపానెల్ లేకుంటే అక్రిడేషన్ లేదు" అనే మాట లేదు. అయితే ఐ%డ%పీఆర్ శాఖ ఈ కొత్త చట్టాన్ని ఎక్కడ రాసుకుంది? ఎవరి ఆదేశం? ఏం కోసం? ఇది పబ్లిక్‌గా జవాబు ఇవ్వలేని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా సూటిగా ప్రశ్నించారు ప్రభుత్వాలు మారిన ప్రతిసారి జర్నలిస్టులకే అన్యాయం జరుగుతూనే ఉందని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా ఆవేదన వ్యక్తం చేశారు ఒక ప్రభుత్వం వెళ్లి మరో ప్రభుత్వం వస్తే చిన్న పత్రికలకు ఎదురయ్యే తొలి దెబ్బ అదే: "కొత్త షరతులు వచ్చే వరకూ అక్రిడేషన్‌లు ఆపండి". ఇది ఏళ్ల తరబడి పునరావృతమవుతోంది. జర్నలిస్టుల వృత్తికి ఇది అవమానమేగా..? వార్తలు సేకరిస్తున్న గౌరవం మర్యాద ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు

**అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారా..??**

సర్కార్ మంచిదే చేయాలని చెబుతోంది. కాని అధికారులే తప్పు రూల్స్‌తో నిర్ణయాలు తీసుకుంటున్నారా..? జర్నలిస్టులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.?? ఎందుకంటే ఒక శాఖా కమిషనర్ వస్తే ఒక రూల్. మారితే మరో రూల్. అక్రిడేషన్ అంటే అధికారుల ఆట వస్తువు కాదు. ఇది వేల కుటుంబాల బ్రతుకు అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా తెలిపారు

**అసలు లక్ష్యం ఏమిటి..?**

చిన్న పత్రికలను నెమ్మదిగా క్లోజ్ చేసి పెద్ద మీడియా చేతుల్లోకి రంగాన్ని నడిపించడమా?. ఏదైనా పాలసీ ఉంటే అది క్లియర్‌గా, పారదర్శకంగా, రాతపూర్వకంగా చెప్పాలి కదా? ఇక్కడ అది లేదు. ఇక్కడ ఉన్నది. అమాయక జర్నలిస్టులపై జరుగుతున్న అప్రకటన దౌర్జన్యం అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా తీవ్రంగా ఖండించారు

**ప్రభుత్వం స్పందించాలి.??**



అక్రిడేషన్ ప్రక్రియ స్పష్టంగా ప్రకటించాలని వెబ్సైట్ సమస్యలు వెంటనే సరిచేయాలని ఎంపానెల్‌మెంట్ ను అక్రిడేషన్ షరతుగా తీసేయాలని నియమాలు సమానంగా అమలు చేయాలని జిల్లా %డ% రాష్ట్ర సమాచార అధికారులకు సరైన అవగాహన ఇవ్వాలని చిన్న పత్రికల్ని రక్షించే పాలసీ తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా సూచించారు

**చిన్న పత్రికలు పెద్ద పోరాటం..?**

ఈ 600 చిన్న పత్రికలు బయటికి చిన్నగా కనిపించినా వార్తల ప్రపంచంలో లోతుగా పనిచేసే గొప్ప నిరాడంబర యోధులు. మరి వీటిలో పనిచేసే రిపోర్టర్లు? నెలకు 4,000%-%8,000 సంపాదన. బయట అడ్వర్టైజ్మెంట్ల ఆదాయం లేదు. ప్రింటింగ్, పంపిణీ ఖర్చులు ఆకాశానికి అందుకున్నాయి..!! రాత్రింబవళ్ళు ఫీల్డ్ వర్క్ చేసేవారికి ఎలాంటి భద్రత లేకుండా ప్రమాదాలను ఎదుర్కొనే పరిస్థితి%ౌ% ఇలాంటి జర్నలిస్టులకైనా అక్రిడేషన్ అనేది ఒక గౌరవం, హోదా, వృత్తికి గుర్తింపు. ఇంతే. దాంతో వారికి కోట్లు డబ్బులు రావు. భూములు రావు. బస్సు పాస్‌లు కూడా రావు. ఇన్సూరెన్స్ కూడా లేదు. అయితే%ౌ% ఎందుకని ప్రభుత్వాలు అక్రిడేషన్‌ను ఇంత భయంకరమైన ఆయుధంగా మలుస్తున్నాయి? అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా సూటిగా ప్రశ్నించారు

అఖండ భూమి

సోమవారం 24 - 11 - 2025

## కొనుగోలుదారులకు భారీ రిలీఫ్ ఇచ్చిన పసిడి ధర..!

## హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?



పుత్తడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. మంగళవారం ధరలు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.800 తగ్గి పది గ్రాములకు రూ.98,500 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ సైతం ధ్రువీకరించింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.800 తగ్గడంతో తులానికి రూ.98వేలు పలుకుతుందని పేర్కొంది. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే పడిపోయాయి. రూ.1,370 తగ్గి.. కిలోకు రూ.99వేలు పలుకుతున్నది. వెండి సోమవారం కిలోకు రూ.లక్షపైగానే ట్రేడ్ అయ్యింది. యుఎస్, బ్రస్సెల్స్ మధ్య వాణిజ్య చర్చలు ధరలపై ప్రభావం చూపాయి. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 45.03 తగ్గి ఔన్సుకు 3,296.92 చేరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను వేగవంతం చేయాలని బ్రస్సెల్స్ ఒత్తిడి చేస్తుండడంతో విలువైన లోహానికి డిమాండ్ స్వల్పంగా తగ్గిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలు, ద్రవ్యోల్బణం ఆందోళనల మధ్య పెట్టుబడిదారులు యూఎస్ డ్యూరబుల్ గూడ్స్ ఆర్డర్ అండ్ కన్జ్యూమర్ కాన్ఫిడెన్స్ డేటాపై దృష్టి సారించారని.. డేటాలోని గణాంకాలు ఆర్థిక దృక్పథం గురించి మరింత సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.89,950 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.98,130 పలుకుతున్నది. కిలో వెండి రూ.1.11లక్షలుగా ఉన్నది. ఇక ప్లాటినం తులం ధర రూ.29,930 వద్ద కొనసాగుతున్నది.

## వోల్వో కార్ల కంపెనీలో 3000 మంది ఉద్యోగుల తొలగింపు




స్వీడెన్‌కు చెందిన వోల్వో కార్ల కంపెనీ సుమారు మూడు వేల మంది ఉద్యోగులను తొలగించనున్నది. ఖర్చులను తగ్గించే ఉద్దేశంతో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొన్నది. స్వీడెన్‌లో ఉన్న సుమారు 1200 మంది వర్కర్లను తొలగించనున్నారు. ఇక ఆ దేశంలోనే పనిచేస్తున్న మరో వెయ్యి మంది కన్సల్టెంట్లను కూడా తొలగించేందుకు ఆ కంపెనీ నిర్ణయించింది.ఇక మిగితా జాబ్‌లన్నీ ఇతర దేశాల్లో ఊడనున్నాయి. ఎక్కువ శాతం ఆఫీసు పొజిషన్లలో ఉన్నవారిని తొలగిస్తారు. తాము ప్రకటించిన నిర్ణయాలు కష్టమైనవని, కానీ బలమైన నిర్మాణంచేపట్టేందుకు అవే కీలకమైన అడుగులు అని వోల్వో కార్ల కంపెనీ సీఈవో హకన్ సామ్యుల్సన్ తెలిపారు. ఆటోమోటివ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంటున్నదని, నగదు రాకను పెంచాలని, అదే విధంగా ఖర్చులను తగ్గించాలన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

# సెన్సెక్స్ 625 పాయింట్లు డౌన్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ఫలితాలతో పాటు కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,038.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి కోలుకోగా.. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అమ్మకాల ఒత్తిడితో ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. ఇంట్రాడేలో 82,410.52 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. కనిష్టంగా 81,121.70 పాయింట్లకు తగ్గింది. చివరకు 624.82 పాయింట్లు పతనమై.. 81,551.63 వద్ద కొనసాగుతున్నది. నిఫ్టీ 174.95 పాయింట్లు పతనమై.. 24,826.20 వద్ద స్థిరపడింది. దాదాపు 1893 షేర్లు లాభపడగా.. 1898 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే, భారత్ ఎలక్ట్రిక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, ఎస్‌బీఐ లైఫ్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, జేఎస్‌డబ్ల్యూ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్, ఎన్‌టీపీసీ, ఎంఅండ్‌ఎం, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎక్స్‌టర్నల్, విప్రో తదితర షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా.. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 0.9 శాతం పతనమైంది. ఆటో, నిఫ్టీ ఐటీ 0.7 శాతం మేరకు పతనమయ్యాయి. ఆయిల్-గ్యాస్ సూచీలు 0.6 శాతం పడిపోగా.. మెటల్ 0.5 శాతం తగ్గగా.. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ 0.25శాతం పెరిగాయి.

# నేడే 48 గంటల 'జల సమర దీక్ష'

## 'గుండ్రేవుల' సాధనకు సమర శంఖారావం

## రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ


## కర్నూలు ప్రగతి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష



**కర్నూలు ప్రతినిధి, నవంబర్ 23, (అఖండ భూమి న్యూస్):** సీమ జల జీవనాడి గుండ్రేవుల జలాశయం సాధనకు సోమవారం నుండి 48 గంటల 'జల సమర దీక్ష' చేపట్టనున్నట్లు కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 గంటలకు నగరంలోని రాజ్ విహార్ సెంటర్ పాత బస్ డిపో నుండి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ధర్నా చౌక్ వద్ద 48 గంటల 'జల సమర దీక్ష' చేపడతామన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా సంఘాలను మద్దతు కోరామని, అన్ని పక్షాల ప్రజలు స్వచ్ఛందంగా కేపియస్ పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# అఖండ భూమి ప్రధాన

# కార్యాలయం ఘనంగా ప్రారంభం



రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజా పత్రికారిత్వానికి కొత్త దశ

**కర్నూలు, హైదరాబాద్ నవంబర్ 23 (అఖండ భూమి తెలుగు దినపత్రిక) :** అఖండ భూమి తెలుగు దినపత్రిక ప్రధాన కార్యాలయం కర్నూలులో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగరాజు, తెలుగు ప్రభ దినపత్రిక బ్యూరో ఇన్‌చార్జ్ చిరంజీవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కొద్ది సంవత్సరాల్లోనే మండల స్థాయి నుండి జిల్లా దాటి రాష్ట్రస్థాయికి ఎదిగి పాఠక లోకాన్ని ఆకట్టుకున్న అఖండ భూమి తెలుగు దినపత్రిక జర్నలిస్టు వర్గాల్లో కొత్త శక్తిగా నిలిచిందని ఈ సందర్భంగా ప్రముఖులు అభిప్రాయపడ్డారు. నిజానిజాలు వెలుగులోకి తేవడంలో అఖండ భూమి ప్రత్యేక గుర్తింపు పత్రిక ఎడిటర్ మాసపోవు ఈశ్వరయ్య, సీమకిరణం ఎడిటర్ నజీర్ అహ్మద్ భాష పత్రికా రంగంలో చూపిస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రజల సమస్యలను నిర్భయంగా, నిర్భీతిగా వెలుగులోకి తెచ్చే ధైర్యవంతమైన పత్రికారిత్వానికి అఖండ భూమి నిలువుటద్దమని అతిథులు పేర్కొన్నారు.

**రెండు తెలుగు రాష్ట్రాల్లో నిజం, నిబద్ధత, నిస్వార్థ పత్రికారిత్వం అవసరం**

ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పక్షాన నిలబడి, అధికారాలపై ప్రశ్నించే పత్రికలు చాలా అరుదైపోయిన ఈ సమయంలో అఖండ భూమి మరియు సీమకిరణం పత్రికలు ప్రజా పక్ష పత్రికారిత్వానికి అద్భుత ప్రతీకలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎడిటర్ ఈశ్వరయ్య ప్రజల గొంతు వినిపించే పత్రిక లక్ష్యం ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఎడిటర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ**

"ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, సామాజిక అన్యాయాలపై ఎలాంటి భయం లేకుండా రాస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గొంతుకో పత్రికగా నిలబడటమే మా ధ్యేయం. ప్రజలు ఇచ్చే ఆదరణ, ప్రేమే మా శక్తి," అన్నారు.

**కార్యక్రమంలో జర్నలిస్టులు, పాఠకులు, స్నేహితులు పాల్గొన్నారు.**

అఖండ భూమి పత్రిక కొత్త కార్యాలయం రెండు రాష్ట్రాల్లో మరింత బలమైన పత్రికారిత్వానికి నాంది పలికిన సందర్భంగా జాతీయ స్థాయి వర్గాలు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాయి.

# నిజాన్ని నిర్భయంగా రాసేతత్వం అఖండ భూమి లక్ష్యం




**కర్నూలు, నవంబర్ 23 (అఖండ భూమి):** అఖండ భూమి సంచలన తెలుగు దినపత్రిక ప్రధాన కార్యాలయం కర్నూలులో ప్రారంభమైంది. ఎడిటోరియల్ విభాగంలో న్యూస్ ఎడిటోరియల్స్‌ను పరిశీలిస్తున్న ప్రధాన సంపాదకులను, ఎం.ఈశ్వరయ్య గారికి జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, పత్రిక పాఠకులు, అభిమానులు కలిసి%శీ% అభినందనలు తెలిపారు. ప్రధాన సంపాదకులు నూతన కార్యాలయం కార్యకలాపాలపై సమగ్రంగా వివరాలు అందిస్తూ పత్రిక నాణ్యతను మరింత మెరుగుపరచే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. న్యూస్ రూమ్ సందడి మధ్య ఎడిటోరియల్ పరిశీలనను గమనించిన పలువురు అతిథులు పత్రిక జర్నలిజం దిశలో కొనసాగుతున్న ప్రభావవంతమైన పాత్రను ప్రశంసించారు. పత్రిక అభివృద్ధికి తమ పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అఖండ భూమి మరింత విస్తృతంగా ప్రజలకు చేరాలని, ప్రజా సమస్యలను బలంగా ప్రతిబింబించాలని అభిమానులు కోరారు అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

**పలువురు ప్రధాన సంపాదకులకు శు భాకాంక్షలు తెలిపారు.**

# అధిక రాబడి కోసం చూస్తున్నారా? పోస్టాఫీసులు అద్భుతమైన స్కీమ్స్!






పోస్టాఫీసులో రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. మంచి రాబడి పొందేందుకు, మీ డబ్బుకు ఎలాంటి రిస్క్ లేకుండా ఉండేందుకు పోస్టాఫీసులు అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే మంచి వడ్డీ రేటు వస్తుంది. అంతేకాదు పన్ను మినహాయింపు సదుపాయం కూడా ఉంటుంది.. పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

1 / 6

రికరింగ్ డిపాజిట్ (%=ఙ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీగా ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. రికరింగ్ డిపాజిట్ (%=ఙ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీగా ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

2 / 6




టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

3 / 6

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

4 / 6

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

5 / 6

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.


పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.




## ఘట్టమనేని అబ్బాయి.. రవీనా టాండన్ అమ్మాయి..

RX 100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరి అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.



## ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అం గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నాగార్జున ఫ్యామిలీ మెంబెర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!





పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో 'చిల్లర' అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటి అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



## వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ప్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్పూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ఫ్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.



## సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

**కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.**

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559